క్లుప్తంగా

గ్రంథాలయంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

భువనగిరి : గ్రంథాలయంలో మౌలిక వసతుల కల్పనలకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని తారాకరామానగర్‌లో గల ఎస్సీ బాలురు వసతి గృహంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీసీపీ రాజేష్ చంద్ర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జ డల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కరిపే నర్సింగ్‌రావు, సెక్రటరీగా పలుగుల ఆగేశ్వర్, కోశాధికారి వేమూరి అశోక్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాస్‌రావు, మెంబర్షిప్ చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ జ్ఞానప్రకాష్‌రెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బత్తుల మహేష్, పర్నె శ్రీనివాస్‌రెడ్డిలు గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్, నాయకులు పర్నె శ్రీదర్‌రెడ్డి, సుర్వి విజయ్, బీమగోని మల్లేష్, ఎర్రగోని శ్రీనివాస్, ముద్దం వెంకటేష్, నర్సింహ్మా, గంజి విజయ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మోత్కూరు : పట్టణంలోని అంగడిబజార్ ప్రాథమికోన్నత పాఠశాల 2007బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ధర్నా

వలిగొండ : మండలంలోని అరూరు నుంచి వేములకొండ వరకు ఉన్న బీటీ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, వెలిమినేటి సురేష్, బుర్ర నరసింహ, కసీర బోయిన లింగయ్య, పోలేపాక చిమ్మయ్య, వేముల ఎట్టయ్య, వెంకటేష్, ఆవుల భిక్షపతి, రాందాస్, సుర్కంటి నాగిరెడ్డి, ఎలిమినేటి సంతోష్, నాగరాజు, ఆవుల అంజయ్య,మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

వలిగొండ : పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై సెట్ విచారణకు వెళ్తున్న సందర్భంగా ఆయనకు మద్దతు తెలపడానికి వెళ్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులను గురువారం ఎస్సై ప్రభాకర్ ముందస్తుగా అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, పల్లెర్ల సుధాకర్, శ్రీనివాస్,మాధగోని యాదగిరి, సాయి, మైసోల్ల ప్రవీణ్, దండు మల్లికార్జున్, మైసోల్ల వెంకటేశం, బత్తిని వెంకటేశం, మచ్చ గిరి పాల్గొన్నారు.

తుర్కపల్లి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షుడు తలారి అశోక్, కోట సురేశ్, నల్ల బాలక్రిష్ణ, బండారి శ్రీనివాస్ ఉన్నారు.

స్వీపర్లకు వేతనాలు చెల్లించాలని వినతి

భువనగిరిటౌన్ : జీఓ నంబర్ 64 ప్రకారం ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గాదె చంద్రయ్య, జంగయ్య, శ్రీశైలం, జంగయ్య, నర్సింహా, లక్ష్మి, రమేష్, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని..

భువనగిరిటౌన్ : డబుల్ బెడ్ రూం ఇళ్లు రాని అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరచారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ సీపీఐ నాయకులు పుట్ట రమేష్, అభిలాష్, మల్లేశం, చింతల పెంటయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని..

భువనగిరిటౌన్ : పట్టణంలోని మోడ్రన్ ధోబి ఘాట్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు రత్నపురం బాలరాం, దుర్గాభవానిగంగాధర్, లక్ష్మిసతీష్, ఈరపాక నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని..

అడ్డగూడూరు : మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు, రజక సంఘం భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ దశరథ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు సకినాల రవి, ప్రధాన కార్యదర్శి పరిగెల సత్యనారాయణ ,సకినాల కనకయ్య, బాలరాజు, మధు, వెంకటయ్య పాల్గొన్నారు.

'సాక్షి' కథనంతో డబుల్ రోడ్డు

- 'ప్రధాని లేఖ రాసినా..పైసలు లేవట' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనం
- స్పందించిన అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి



2011లో సాక్షిలో ప్రచురితమైన కథనం


పోచంపల్లి నుంచి కొత్తగూడెం వరకు వేసిన డబుల్ రోడ్డు

భూదాన్‌పోచంపల్లి : భూదానోద్యమానికి ఊపిరిలూదిన భూదాన్‌పోచంపల్లి.. పర్యాటకంగా, చేనేత పరిశ్రమకూ పేరుగాంచింది. దేశ, విదేశాల నుంచి పర్యాటకులు ఇక్కడి వస్తుంటారు. అంతటి ప్రసిద్ధిగాంచిన పోచంపల్లికి సరైన రోడ్డు సౌకర్యం లేదు. సమస్యపై స్మృతిదర్శన్ సమితి అధ్యక్షురాలు, మహాత్మాగాంధీ మనుమరాలైన తారాగాంధీ భట్టాచార్య 2011 సెప్టెంబర్ 19న నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు లేఖ రాశారు. కొత్తగూడెం నుంచి భూదాన్‌పోచంపల్లికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ప్రధాని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖకు లేఖ రాయగా నిధులు లేవని సమాధానం వచ్చింది. ఈ నేపథ్యంలో 'ప్రధాని లేఖ రాసినా..పైసలు లేవట' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి నాటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి స్పందించారు. భూదాన్‌పోచంపల్లి నుంచి కొత్తగూడెం వరకు, భూదాన్‌పోచంపల్లి నుంచి బీబీనగర్ వరకు రూ.14.50 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో పోచంపల్లి – కొత్తగూడెం రోడ్డును డబుల్‌గా విస్తరించారు. దీం తో రవాణా సౌకర్యం మెరుపడడంతో భూదాన్‌పోచంపల్లికి అభివృద్ధికి బాటలు పడినట్లైంది.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు



2018 జూలై 6న సాక్షిలో ప్రచురితమైన కథనం


చౌటుప్పల్ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాకలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో సుమారు 200 మంది బాధపడుతున్నారు. కిడ్నీలు చెడిపోయి ఐదుగురు మృతి చెందారు. ఈ క్రమంలో సమస్యను సాక్షి 'రోగాల పుట్ట' శీర్షికతో వెలుగులోకి తెచ్చింది. దీనికి పెద్ద ఎత్తున స్పందన లభించింది. హైకోర్టు న్యాయవాదుల బృందం పుట్టపాకను సందర్శించింది. బాధితుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. హైకోర్టులో పిటిషన్ వేశారు. జిల్లా వైద్యాధికారులు గ్రామంలో పర్యటించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రాష్ట్ర వైద్య బృందం గ్రామంలో పర్యటించి ఇక్కడే ఎక్కువ మంది కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడడానికి గల కారణాలపై అధ్యయనం చేశారు. బాధితుల నుంచి శాంపిల్స్ సేకరించి పరిశోధన చేశారు. వీరితో పాటు పలు ప్రభుత్వ, ప్రవేట్ వైద్య సంస్థలు వచ్చి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేశాయి. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బాధితులను కలిసి ఇబ్బందులు తెలుసుకున్నారు. బాధితుల కోరిక, వైద్యుల సూచన మేరకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు చౌటుప్పల్ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

యువకుడికి కంటి చూపు


మహేష్

గుండాల : మండలంలోని గంగాపురానికి చెందిన అల్వాల మహేష్ నాలుగేళ్ల వయస్సులో ఆటలాడుకుంటుండగా కంట్లో కర్ర కుచ్చుకుంది. ఇన్‌ఫెక్షన్ సోకి రెండు కళ్లు కోల్పోయాడు. అతని తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో సరైన వైద్యం ఇప్పించలేకపోయారు. తదనంతరం 2019లో మహేష్ తల్లిదండ్రులు మృతి చెందారు. అప్పటి నుంచి మహేష్‌తో పాటు అతని చెల్లె తన చిన్నాయన, చిన్నమ్మల వద్ద ఉంటున్నారు. వీరి గాథను 'అనాథలైన అన్నాచెల్లెలు' శీర్షికతో సాక్షి 2022 మార్చి 13న వెలుగులోకి తెచ్చింది. సాక్షి కథనానికి కలెక్టర్ పమేలా సత్పతి స్పందించారు. చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మహేష్‌కు హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో చికిత్స చేయించారు. దీంతో 18 సంవత్సరాల తర్వాత మహేష్ బాహ్య ప్రపంచాన్ని చూడగలిగాడు. చెల్ల ప్రవంతిని గుండాలలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చేర్పించారు. సాక్షి చొరవతో కంటిచూపు రావడం సంతోషంగా ఉందన్నాడు మహేష్.

పిట్టలగూడెం రోడ్డు కోసం సర్వే



04 నవంబర్ 2019న ప్రచురితమైన కథనం


రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

రాజాపేట : మండలంలోని నెమిల మదిర గ్రామం పిట్టలగూడెంలో సుమారు 300 జనాభా, 150 మంది ఓటర్లు ఉంటారు. వేటాడటం వీరి వృత్తి. కాలానుగుణంగా పండ్లతోటను గుత్తకు పడుతూ జీవనోపాధి పొందుతున్నారు. 40 ఏళ్ల క్రితం ఏర్పడిన ఈ గ్రామానికి ఇప్పటి వరకు రోడ్డు మార్గం లేదు. రైతుల పొలాలు, వరం గట్లు, పిల్ల బాటల నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. అత్యసవర సమయంలో ఆస్పత్రికి వెళ్లాలన్నా ఇబ్బందులే. ప్రసవ సమయంలో గర్భిణులను సకాలంలోనే ఆస్పత్రికి చేర్చలేని పరిస్థితుల్లో మార్గమధ్యలో ప్రసవించిన సంఘటనలు ఉన్నాయి. రైతులు అభ్యంతరం చెప్పినప్పుడు ఎక్కడి నుంచి వెళ్లాలో దిక్కుతోచని దుస్థితి. వీరి సమస్యలపై 2017 ఫిబ్రవరి 13న 'పిట్టలగూడేనికి దారేది' అనే శీర్షికతో.. 2019 నవంబర్ 2న '40 ఏళ్లుగా నరకం' అనే శీర్షికతో.. 2021 అక్టోబర్ 6వ తేదీన 'బాటలేని బతుకులు' అనే శీర్షికలతో సాక్షి వరస కథనాలను ప్రచురించింది. స్పందించిన అధికారులు పట్టాదారులతో సంప్రదింపులు జరిపి దారి ఏర్పాటుకు సుగమం చేశారు. సర్వే కూడా చేశారు.

అధికారులు సర్వే చేశారు.



పిట్టలగూడేనికి రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో, రాత్రి సమయాల్లో నరకం చూస్తున్నారు. వీరి సమస్యను సాక్షి వెలుగులోకి తేవడంతో అధికారులు గ్రామాన్ని సందర్శించారు. రోడ్డు ఏర్పాటుకు సర్వేలు చేశారు. గ్రామానికి దారి ఏర్పాటుకు మార్గం సుగమయం అయ్యింది.

–మేకల మమతరమేశ్, సర్పంచ్, నెమిల గ్రామ పంచాయతీ


కొమ్మాయిగూడెంలో సాయిబాబా సేవా సమితి వారు కట్టించిన ఇల్లు

గూడు గోస తీరింది

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో బుడ్డ పార్వతమ్మ కుటుంబం దీనగాథను సాక్షి 2012లో.. 'చెట్టుకింద కాపురం' శీర్షికను కథనం ప్రచురించింది. కథనానికి స్పందించిన నల్లగొండ పట్టణానికి చెందిన సాయిబాబా సేవాసమితి అప్పట్లో రూ.1.50 లక్షల వ్యయంతో ఇంటిని నిర్మించి ఆ కుటుంబానికి నీడ కల్పించింది.

సాక్షి కథనంతోనే ఇంటి నిర్మాణం



నాన్న నా చిన్నప్పుడే చనిపోయాడు. అమ్మ ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది. చెల్లెలు స్వాతి చదువు మానేసి అమ్మను చూసుకునేది. నేను పనిచేసి సంపాందించిన డబ్బుతో పూట గడిచేది. మా కుటుంబం దీనగాథను అప్పట్లో సాక్షి దినపత్రికలో వచ్చింది. సాయిబాబా ట్రస్ట్ వారుమాకు 15 రోజుల్లో ఇల్లు నిర్మించి ఇచ్చారు. సాక్షి పేపరు వల్లే మాకంటూ ఒక ఇల్లు వచ్చింది. – బుడ్డ సునీల్

పంచాయతీలకు అవార్డులు ప్రదానం


ఆత్మకూరు(ఎం) : అవార్డులతో సర్పంచ్‌లు, కార్యదర్శులు

ఆత్మకూరు(ఎం) : జాతీయ పంచాయతీ పురస్కారం – 2023 సంవత్సరానికి గాను మండల స్థాయిలో ఎంపికైన 17 గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ బండారు యాదగిరి అవార్డులు ప్రదానం చేశారు. సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంస పత్రం అందజేసి మెమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, రమేష్ గౌడ్, సామ తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట: రాజాపేట మండల సర్పంచులకు గురువారం జాతీయ పంచాయతీ అవార్డులను మండల పరిషత్ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ దినకర్‌లు సర్పంచులను శాలువాలతో సత్కరించారు.

గుండాల : మండలంలోని గంగాపురం, పాచిల్ల, వెల్మజాల, అంబాల గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు వార్డులు అందుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన తొమ్మిది పురస్కారాలకు గాను గంగాపురం 8 పురస్కారాలు అందుకోవడం విశేషం. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, ప్రజాప్రతినిధులు చిందం వరలక్ష్మి, కుంచాల సుశీల, పందుల రేఖ, భిక్షమయ్య, పాల అబ్బులు, యాస భాషిరెడ్డి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ అనూష, పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలో 16 గ్రామ పంచాయతీలు అవార్డులు ఎంపికైనట్లు ఎంపీడీఓ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన గ్రామ పంచాయతీల్లో చౌదర్‌పల్లి, మైలారం కింది తండా, జలాల్‌పూర్, మర్యాల, బోయిన్‌పల్లి, చీకటిమామిడి, లక్ష్మితండా, నాగినేనిపల్లి, మైసిరెడ్డి పల్లి, మేడిపల్లి, సోలీపేట్, బొమ్మలరామారం, మాచన్‌పల్లి, రామలింగంపల్లి, ఫక్కీరుగూడ, యావపూర్ ఉన్నాయి.

బహిరంగ సభను జయప్రదం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : ఈ నెల 28న భువనగిరి పట్టణంలో దుంపల మల్లారెడ్డి మెమోరియల్ భవనం ప్రారంభం సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ కోరారు. గురువారం మండలంలోని అనాజీపురం, హన్మాపురం గ్రామాల్లో జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, బొల్లేపల్లి కుమార్, ఎదునూరి వెంకటేశం, ఎండీ జహంగీర్, రాజేశ్వర్, మాణిక్యం, స్వామి, సుధాకర్, నవీన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీబీనగర్: ఈ నెల 28న భువనగిరిలో నిర్వహించనున్న సీపీఎం బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, యాదమ్మ, రాజేష్, ఎల్లయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

వలిగొండ : క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిట్టల అశోక్ అన్నారు. గురువారం వలిగొండలో జరిగిన బీజేపీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, విస్తారక్‌లు, పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని క్షేత్ర స్థాయిలో విస్తరించి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ ర్యక్రమంలో నాగేలి సుధాకర్, బంధారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, సిలోజు శ్రీరాములు, కనతల అశోకరెడ్డి, బచ్చు శ్రీనివాస్, కొప్పుల యాదిరెడ్డి, వట్టిపల్లి సంతోష్, రేగురి అమరేందర్, ఆవుల శ్రీనివాస్, లింగస్వామి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

తుర్కపల్లి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ 10 వేలకు ఇస్తూ జీఓ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శాగర్ల పరమేశ్, కరుణాకర్‌రెడ్డి, బద్దునాయక్, రాజయ్య, హరినాయక్, తలారి శ్రీనివాస్, ముత్యలు, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన


ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

చౌటుప్పల్ : మండల పరిధిలోని దామెర గ్రామంలో దివీస్ పరిశ్రమ సహకారంతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ నారెడ్డి అండాలుసాయిరెడ్డి, ఉపసర్పంచ్ నిమ్మల మమతశేఖర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాదిరెడ్డి శేఖర్‌రెడ్డి, సోమనబోయిన మల్లేషం, ఎస్‌ఎంసీ చైర్మన్ నిమ్మల శేఖర్, ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌జీ, నారెడ్డి అభినందన్‌రెడ్డి, దివీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులకు..

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామ పంచాయతీ భవనం, పాఠశాల అదనపు తరగతిగది నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్ ముత్యాల సుజాత, ఉపసర్పంచ్ చల్ల అనిత, ఉపేందర్ చలమల్ల గోవర్ధన్ పాల్గొన్నారు.

డ్రైయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాణి, మాధవి, నాయకులు రాములు, స్వామి, శ్రీకాంత్, బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకం


భువనగిరిటౌన్ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు


ఆలేరురూరల్ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫ్రెండ్స్ క్లబ్ నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో సీపీఐ, ఏఐఎస్‌ఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ, వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో వేర్వేరుగా గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహార్ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, వస్తువుల అభిలాష్, జానీ, రమేష్, మల్లేశం, పెంటయ్య రేవంత్, నేహాల్, నవీన్, సాయి నివాస్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరక్టర్ అ డెపు బాలస్వామి, నాగరాజు, విజయలక్ష్మి, శివ, రాజు, సిద్దులు, వెంకటేష్, నవీన్, నరేష్‌పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, కనకయ్య, ఆంజనేయులు, జానమ్మ, పరుశరాములు, ఉప్పలయ్య, పూలమ్మ పాల్గొన్నారు.

అవినీతి లేని సమాజ స్థాపనకు కృషిచేయాలి

యాదగిరిగుట్ట: అవినీతి లేని సమాజ స్థాపనకు నేటి యువత ఉద్యమించాలని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లిలో ఏఐవైఎఫ్, భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్, బంగారు, పెంటయ్య, రాజు, వెంకటేష్, మహేష్, ఆంజనేయులు, శేఖర్, నర్సింహ, ఆంజనేయులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చిన్న గౌరాయపల్లిలో ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పీవైఎల్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్, గణేష్, సాయిరాం, యాదగిరి, రాజు, నర్సింహులు, బాలకృష్ణ, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ,పురుషోత్తం, నర్సయ్య, శేఖర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయం, మండల పరిధిలోని మంధోళ్లగూడెంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండీ పాషా, అవ్వారు రామేశ్వరి, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, ధర్మయ్య, అరుణ్‌కుమార్, కొండె శ్రీశైలం, దేప రాజు, బొడ్డు అంజిరెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్, రాజు గురు, సుక్ దేవ్ వర్ధంతిని నిర్వహించారు. కార్య క్రమంలో మహేష్, సాయి కుమార్, సుదర్శన్, ఆంజనేయులు, వెంకటేశం కిష్టయ్య, నర్సింహ, చంద్ర మౌళి ఉన్నారు.

మోత్కూరు : భగత్‌సింగ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కేఆర్ భవనంలో గురువారం ఏఐవైఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, మల్లేష్, శేఖర్‌రెడ్డి, నార్మల్ ప్రదీప్, ప్రశాంత్, యాదగిరి పాల్గొన్నారు. రాగిబావిలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్, గోపి, శివ, బాచ్‌కుమార్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఏఐవైఎఫ్ యూత్ ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, ఎల్లంల రవి, మహేష్, కార్తిక్, బాలా జీ, భాను, ఉదయ్, వికాస్, నిఖిల్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దాసరి పాండు, శ్రీశైలం, లక్ష్మయ్య, యాదగిరి, లక్ష్మమ్మ, అండాలు, జయమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.


రామన్నపేట : రక్తదానం చేస్తున్న డీవైఎఫ్‌ఐ కార్యకర్తలు

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తుల శ్రీను, స్వామి, సత్యనారాయణచారి, కుమార్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బొలగాని అశోక్‌గౌడ్, బీరకాయల మధు, బాలరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గురువారం సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బచ్చనగోని గాలయ్య, కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి, శ్రీరాములు, లింగయ్య, గాలయ్య, అంజయ్య, రాములు, యాదయ్య, గంగరాజు పాల్గొన్నారు.

రామన్నపేట : భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వీరన్న, ఎస్ఐ ఎం.లక్ష్మయ్య అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని డీవైఎఫ్ఐ మండలశాఖ ఆధ్వర్యంలో రామన్నపేట లయన్స్‌క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, మేక అశోక్‌రెడ్డి, ఈపూరి విశ్వప్రసాద్, భిక్షంరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీరాములు, కిరణ్, లోకేష్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మౌన దీక్ష

భువనగిరిటౌన్ : పరువు నష్టం దావా కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ గురువారం గురువారం కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ అధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ప్రమోద్‌కుమార్, జహాంగీర్, పిట్టల బాలరాజు, వెంకటేశం, మనోజ్, ప్రదీప్, నాగరాజు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

భువనగిరిటౌన్ : పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అన్నారు. గురువారం పట్టణంలోని 32వవార్డులో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

శాంతియుతంగా రంజాన్ జరుపుకోవాలి

బీబీనగర్: రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ వెంకటయ్య అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మసీద్‌లో గురువారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్ఐ సైదులు, మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, ఉప సర్పంచ్ దస్తగిరి, మైనార్టీ సెల్ నాయకులు షరీఫ్, ఖలీల్, మొయినుద్దీన్, అజ్గర్‌అలీ, మోయిన్, మస్తాన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మౌలిక వసతులు కల్పించాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని అన్ని మసీదుల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లయీక్అహ్మద్ వినతిపత్రం అందజేశారు. మజీద్ పరిసరా ప్రాంతాల్లో బ్లీచింగ్ ఫౌండర్ వేయాల ని కోరారు.

రైతులకు పాల క్యాన్ల పంపిణీ

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన జెట్టి శివప్రసాద్ తన కుమారుడు గగన్ పుట్టినరోజును పురష్కరించుకుని గురువారం పాడి రైతులకు పాల క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ జెట్టి వరమ్మ, ఆవుల నరేందర్, నోముల శంకర్, సుర్వి రమేష్, నోముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు సభ్యత్వ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ మిర్యాల వెంకటేశ్వర్లు, సిద్దులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

మోటకొండూర్: అసత్య ప్రచారాలు మానుకోవాలని మోటకొండూర్ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై తప్పుడు ప్రచారాలు చేస్తూ కరపత్రాన్ని విడుదల చేసిన ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ వార్డు సభ్యులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగరాజు, వంగాల స్వరూప, మల్లేష్, జహంగీర్ పాల్గొన్నారు.

డీఈఓ నారాయణరెడ్డికి వినతి

భువనగిరి : విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘువెంకటసురేష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధికార ప్రతినిధి బండారు శివశంకర్ గురువారం డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

విరాళం అందజేత

బొమ్మలరామారం : మండల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అంబులెన్స్ నిర్వాహణకు వాలు తండా హెడ్మాస్టర్ కె. అమరేందర్ రెడ్డి గురువారం రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ జూపల్లి భరత్ కుమార్, చంద్రమౌళి, యాదగిరి, మల్లేష్, ఉపేందర్, వెంకటేష్, నగేష్ పాల్గొన్నారు.